# దేవుడే దిగివస్తే....

ఒకరికి కాకిబట్టలను చూస్తే హడల్. మరొకరికి కుక్కలను చూస్తే హడల్. మా చంటివెధవకి బొద్దింకను చూస్తే హడల్. నాకు సినిమాలు చూడ్డం అంటే చచ్చేటంత హడల్.

ఏమంటే మనదేశపు చిత్రాలు (సాధారణంగా) నేలవిడిచి రోదసీలో విహరిస్తాయి. అందులో మన తెలుగు చిత్రాలయితే రోదసీ ఏం ఖర్మ, తారామండలంలోనే తారాడుతాయి. అంచేతనే సినామ్రలంటే హడల్ నాకు. కాని చిత్రమేమిటంటే యించుమించు తెలుగు చిత్రాలన్నీ చూస్తాను! చూస్తాను అనడంకన్న మా ఆవిడ కాలరు పట్టుకు లాక్కెళ్ళి చూపిస్తుంది అనడం కరక్టు.

ఈసారీ అలానే లాక్కెళ్ళగా నలిగినకాలర్ హాల్లో సర్దుకూర్చున్నాను. మా ఆవిడ చంటివెధవ సంరక్షణంతా నాకు పూర్తిగా అంటగట్టేసి తను మటుకు హాయిగా, దర్జాగా సినిమా చూస్తోంది. ఏం చేస్తాం సార్! రోజులు వాళ్ళవి మరి.

ఇపుడు అసలు కథకి వద్దాం!

మేము చూస్తున్న చిత్రం పేరు శీలవతి.

సినిమా చూడగా, చూడగా నాకు మటుకు ఏమనిపించిందంటే చిత్రం పేరు 'రేప్‌వతి' అయుంటే బాగుండిపోను గదా అని! ఎందుకలా అనిపించిందంటే చెప్తాన్ వినండి.

హీరోయిన్ పేరు సుశీల. ఆమె పాపం చాలా బీద్ది. హీరో మాత్రం గొప్పింటి బిడ్డ. (తెరమీద ఎప్పుడూ చింకి చేనేత చీర మురికి

కాటన్ పేంటుని ప్రేమించదు. స్ట్రెచ్ లాన్ బెల్ బాటమ్‌నే ప్రేమిస్తుంది) మన సుశీల హీరోగారి పేరూ, వూరూ, ఉద్యోగమయినా అడక్కుండా గబుక్కున ప్రేమించేస్తుంది. యూరాడకొండ దగ్గర్నుంచి సిమ్లా లోయల వరకు చెట్టాపట్టాలేసుకొని అతన్తో డ్యూయెట్లు పాడేస్తుంది. తర్వాత వర్షంలో, చలిలో, చలిమంట దగ్గర, కొండ గుహలో 'రూప్ తేరా మస్తానా' అంటూ హీరో ఏకం బుస్ బుస్లు కొట్టి హీరోయిన్ యువ్వనాన్ని కాజేస్తుంది. (మన హీరోయిన్ దురదృష్టమో హీరోల శక్తి సామర్థ్యమో గాని ఒకే ఒక్క కాయుకి కడుపు వచ్చేస్తుంది).

ఆ విధంగా హీరోయిన్ కొంప ముంచేసి, తన కొంపేదో మునిగినట్టు మహా అర్జంటుగా హీరో అమెరికా ఎగిరి వెళ్లిపోతాడు. (సినీ ప్రపంచానికి అమెరికా అంటే అనకాపల్లి అంత లోకువ.) సుశీల తండ్రి తన కూతురు మరో మూడు మాసాల్లో యివ్వబోయే ఇల్లీగల్ మనవణ్ణి ఆమోదించలేక, నలుగురిలో తలెత్తుకు తిరగలేక తల తీసేసుకుంటాడు. దానితో బీద సుశీల పాపం దిక్కుమాలిన సుశీల కూడా అయిపోతుంది.

ఆ తర్వాత సుశీల యిల్లు విడిచిపెట్టేసి (మరే చోటూ దొరకనట్టు) అడవిలోకి వెళ్ళిపోయి గాలివాన మధ్య, మడుం పక్కన చెట్టులా కూలిపోయి, పెను పిడుగులా ఓ పురుడు కేక వేస్తుంది. బంగారంలాంటి బిడ్డను కంటుంది. ఆ బంగారు బిడ్డ అయిదు నెలల వయసుతో, దిబ్బగా పుట్టేడు.

(మా శ్రీమతి హీరోయిన్ కొచ్చిన కష్టం చూళ్ళేక కన్నీళ్ళు కార్చేస్తూ, ఠక్కున ఎగరలేచ్చొస్తోంది — అవును మరి అయిదు నెలల బిడ్డని కనడమంటే మాటలా మరి).

అడవిలోంచి నగరంలోకి మన సుశీల పాదం మోపి హీరోని వెతుక్కుంటూ పయనమయింది. ఆమె భుజం మీద ఫారెక్స్ అడ్వర్టైజ్‌మెంటు పాపాయిలాంటి పాపాయి వుంది. (సుశీల ఆ నగరంలో హీరో కోసం ఎన్నాళ్ళగానో తిరుగుతున్నట్టు తెలియజేయడానికి కాలెండరు పేజీలు ఆమె ముఖం మీద తిప్పేస్తాడు దర్శకుడు).

అనాథగా ఆకలితో అలమటిస్తున్న, రోడ్డునపడి తిరుగుతున్న సుశీల ఎలా వుంది?

షాంపేన్ నైలక్సు చీర కట్టుకుంది. జుట్టుని సినిమా తారలాగే దువ్వుకుంది. ఎత్తుమడమల చెప్పులు ధరించింది. (అవి అర మిల్లీమీటర్లయినా అతికితే ఒప్పు!) తను పేదదని తెలియడానికి చీరమీద ఒక అతుకు, జాకెట్టుమీద ఒక అతుకు, జుత్తుకి ముందున ఉంగరాలు! అవి ఆమెకు అదేదో డిజైనులా అందంగానే అమిరాయే తప్ప బీదలా కానరావటం లేదు. అప్పుడే యాపిల్ జ్యూస్ తాగి ప్రేమని త్రేన్చినట్టున్నది.

సుశీల హీరో కోసం నగరమంతా తిరుగుతూ తిరుగుతూ పాపం ఒక రౌడీకి దొరికిపోతుంది. వాడు ఆమెను నడిరోడ్డుమీదే, పట్టపగలే, పబ్లిక్ పార్కులో రేప్ చేయబోతాడు. (ఆ సీను దారుణంగా అయిదు నిమిషాలు).

రేప్ చేయబోతున్న ఆ రౌడీని ఒక నల్ల బొక్కారావు అడ్డుకుని 'డిష్యూం డిష్యూం' అని ముష్టియుద్ధం చేసి రౌడీని పరుగులెత్తిస్తాడు. తర్వాత షారెక్సు బాబుని తను ఎత్తుకుని 'పదమ్మా' అని సుశీలను తన యింటికి తీసుకువెళ్తాడు.

ఆ రాత్రి సుశీల (మాంచి పోజులో) పడుకుంటుంది. ఆమె పయిట స్థానం తప్పి వుంటుంది. చీర చెదిరి పాదాల నుంచి మోకాళ్ల వరకూ బ్యాక్‌లైటింగులో మెరిసిపోతుంటాయి. అది చూసి నల్ల బొక్కారావు గుండె టైపు మిషనులా కొట్టుకుంటుంది. గుండె ఆగిపోయే ప్రమాదం రాకుండా వేగంగా సుశీలపై కొదమ సింహంలా దుముకుతాడు. అదృష్ట వశాత్తూ సుశీలకు తెలివి వచ్చేస్తుంది. వీరోచితంగా ఎదుర్కొంటుంది. (ఆ సీన్లో మంచి ఎఫెక్టు కోసం) షారెక్సు బాబు నిద్రలేచి కయ్యి కయ్యిమని ఏడుస్తుంటాడు. (బ్యాక్ గ్రవుండ్ మ్యూజిక్ అన్నమాట!) అక్కడ పెనుగులాట సరిగ్గా అయిదు నిమిషాలు అయ్యేక, సుశీల నల్ల బొక్కారావుని చెంబుతో నెత్తిమీద మొత్తి తప్పించుకొని షారెక్సు బాబుని ఎత్తుకుని పరిగెడుతుంది. ప్రేక్షకుల, ముఖ్యంగా ఆడ ప్రేక్షకుల హృదయాలు ద్రవించిపోయేలా.

సుశీల పరిగెడుతోంది. సిమ్లా లోయల్లోంచి పరిగెడుతోంది. తర్వాత అరుకు కాఫీ తోటల్లోంచి, తర్వాత మైసూర్ బృందావన్ గార్డెన్‌లోంచి, తర్వాత కేరళ కొబ్బరి తోటల్లోంచి, అలా పదినిమిషాలు పరిగెత్తి, పరిగెత్తి మరునిమిషంలో మద్రాసు బీచ్‌కి చేరుతుంది. సముద్రంలోపడి నిష్ఠతో సహా తను ప్రాణాలు తీసుకోబోతుంది.

అంతపని జరగకుండా ఒక గెడ్డాల యోగి అడ్డం పడతాడు. ఆత్మహత్య మహాపాపమని, అదీగాక మరో ప్రాణిని హత్య చేసే హక్కు, అధికారం నీకు లేవుగాక లేవని శ్రీరంగనీతులు చెప్పి తన దొమ్మరి గుడిసెకి అనగా ఆశ్రమానికి తీసుకుపోతాడు. అక్కడ సుశీల (మరే పనీ లేకో, లేక ఆ యోగిని వెర్రెక్కిద్దామనో) గెడ్డాల యోగి కాళ్ళ తన [illegible] విదేసుకుని సుతారంగా నృత్యనారంభిస్తుంది. మేకప్‌తో మెరిసిపోయిన సుశీలనూ, ఆమె చేష్టలనూ భరించగలడా? భరించలేడు.

సో, మామూలే.

యోగి బలాత్కారం తర్వాత రన్నింగ్ రేస్.

సుశీల ఆ యోగి దగ్గర్నుంచి కూడా శీలాన్ని కాపాడుకుంటూ పరిగెడుతుంది. ఫారెక్స్ బాబుని ఆ యోగి గుడిసెలోనే మరిచిపోతుంది. గెడ్డాల యోగి ఆమెని యముడిలా తరుముతుంటాడు. చేతికి చిక్కినచోట చిక్కి, చీరనీ, జాకెట్టునీ చింపించుకుంటూ, పరిగెట్టి, పట్టుబడి, పరిగెట్టి... ఇంక పరిగెట్టలేక శివాలయంలోకి వెళ్ళిపోతుంది. మరిక పట్టుబడలేక శివలింగాన్ని చుట్టేసుకుంటుంది – మార్కండేయుడిలా. అవతల యోగి యముడు వచ్చేస్తున్నాడు. తనను ఆ యమకామాంధుడి బారినుంచి కాపాడమని ముల్లోకాలూ తిరగబడిపోయేలా తీవ్రాతి తీవ్రంగా పాడుతూ ప్రార్థిస్తుంది....

అంతవరకూ చూసేక ఇక సినిమా చూసే శక్తి నాలో నశించి పోయింది. ఇది సినిమానా? బ్లూఫిల్మా? నాకు ఒళ్ళు మండింది. పక్కన మా ఆవిడ వున్నాసరే, లేచివెళ్ళి ఆ సుశీలను రేప్ చేసేయాలనిపించింది నాకు. అంత పనీ చేద్దును. తెరమీద అది సాధ్యం కానిపని అన్న ఆత్మజ్ఞానంతో ఆగేను. కాని నా ఒంటిమంటలు ఆగక 'నిన్నే దేవుడు కూడా

క్షమించదు సుశీలా క్షమించదు' అని సినీ భాషలో కసికసిగా అనుకున్నాను. అదృష్టవశాత్తూ అంతలో ఆవలింతలు ఆవరించేయి. నిరభ్యంతరంగా ఆనందంగా నిద్రాదేవిని ఆహ్వానించేను.

* * * *

సుశీల శివలింగాన్ని చుట్టుకొనివుంది. రేపల బారినుంచి రక్షించమని వేడుకుంటోంది. అవతల శివుడు మంచి ధ్యానంలో వున్నాడు. అయినప్పటికి సుశీల తన పాటతో భూకంపాన్ని సృష్టించి శివుణ్ణి ఏక్‌దమ్ డిస్టర్బ్ చేసింది.

శివుడు తెరుకొని అర్ధనిమీలిత నేత్రాలతో తిలకించేడు. తర్వాత తలపంకించేడు. తన భక్తురాలిని కాపాడటానికి హుటాహుటిని పర్వతశ్రేణుల్లోంచి సుశీల దగ్గరకు పరిగెత్తాడు. ధన్‌మని ప్రత్యక్షమయాడు.

అప్పుడే సుశీలను పట్టుకోబోతున్న గెడ్డాల యోగిపై మూడో నేత్రం విప్పి మహామంటగా చూశాడు. బస్. ఇంకేముంది ? గెడ్డాల యోగి గెడ్డంతోసహా మండి బూడిదై పోయాడు. తర్వాత మూడో నేత్రం మూసేసి ప్రసన్న వదనంతో మందహాసంతో మదవతి సుశీలకేసి చూసేడు. అంతే !

శివుడి నాలుక తడారిపోయింది. ఒళ్ళు వజవజలాడింది. ఒంటికి పట్టించుకున్న బూడిద చెమటకు కరిగిపోయింది. లోపల రక్తం సలసల మరగడం మొదలెట్టింది. రోమాలన్నీ విచ్చుకున్నాయి.

సుశీల కౌగలించుకున్న శివలింగం స్థానే శివుడు ప్రత్యక్షమవడం వల్ల శివలింగం బదులు శివుడు ఆమె కౌగిల్లో వున్నాడు. అలా వుండలేక విలవిల్లాడిపోయేడు. ఇదే సమయమని చెప్పి మన్మథుడు కసికసిగా వెయ్యి బాణాలతో అటాక్ యిచ్చి శివుణ్ణి వుక్కిరిబిక్కిరి చేసేశాడు.

అంతే ! యింకేముంది ?

శివుడి చేతుల్లో సుశీల బలాత్కారం !

పదహారోక్రీల్లో తప్పక హీరో తిరిగివస్తాడని నమ్మి అష్టకష్టాలతో శీలాన్ని కాపాడుకుంటూ వచ్చిన సుశీల పాపం శివుడికి ఎర అవుతోంది.

"లేవండి ! మొద్దునిద్రా మీరూనూ"—

మా శ్రీమతి అరిచింది. అది చాలదన్నట్టు తొడమీద చరిచింది. తృళ్ళిపడి లేచాను – 'శివ శివా' అనుకుంటూ.